తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ గురువారం 11-04-2024 పేజీల్-12

## నర్సింహులపేట ఎస్ఐ సతీష్‌పై కేసు

**విలేకరిపై దాడికేసులో మానవహక్కుల కమిషన్ చర్యలు**

మహబూబాబాద్,ఏప్రిల్10: తెలంగాణ ఎస్‌హెచ్ఆర్‌సిలో నర్సింహులపేట ఎస్ఐ సతీష్ పై కేసు నమోదు అయ్యింది. అకారణంగా ఒక పత్రిక విలేఖరి, అతని సోదరుడిపై దాడి చేసి చేతులు విరగ్గొట్టిన నర్సింహులపేట ఎస్.ఐ గండ్రాతి సతీష్ పై మానవ హక్కుల కమిషన్ ఎట్టకేలకు కేసు నమోదు చేసింది. నర్సింహులపేట మండలం

మిగతా 2లో..

## హుజూరాబాద్‌లో చెల్లని రూపాయి ఈటల

**మల్కాజిగిరిలో ఎలా చెల్లుతుంది?**

**ప్రచారంలో పాడి కౌశిక్‌రెడ్డి విమర్శలు**

మేడ్చల్ మల్కాజ్‌గిరి,ఏప్రిల్10: ఈటల రాజేందర్ మోసగాడని, తాను సంపాదించుకున్న అక్రమ ఆస్తులను కాపాడుకునేందుకే మల్కాజ్‌గిరిలో పోటీ చేస్తున్నాడని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో ఈటల రాజేందర్‌ను గెలిపించేందుకు ఆయన వద్ద రేవంత్ రెడ్డి రూ. 25 కోట్లు తీసుకున్నాడని కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. మల్కాజ్‌గిరిలో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ మోసాలు చెప్పేందుకే ఇక్కడకు వచ్చాను.

మిగతా 2లో..



# వందరోజుల్లో రెండువందల రైతుల ఆత్మహత్యలు

**రైతుల సమస్యలపై ఇదేనా కాంగ్రెస్ తీరు**

**కేసీఆర్ పరామర్శిస్తే ఎద్దేవా చేస్తారా?**

**ఇచ్చిన హామీలు అమలు చేయకుండా విమర్శలా?**

**మెదక్ ఎంపి స్థానం ఎప్పటికే బిఆర్ఎస్‌దే**

**ప్రచారంలో మాజీ మంత్రి హరీష్‌రావు**

సంగారెడ్డి,ఏప్రిల్10: వందరోజుల పాలనలో రెండువందల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ..ఇదేనా రైతుల సంఏమం కోరే పాలన అంటూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు చేశారు. రైతుల వద్దకు కేసీఆర్ పోయి పరామర్శిస్తే తట్టుకోలేక.. రేవంత్ రెడ్డి నోటి కొచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి భాష జుగుప్సా కరంగా ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి ఈ విధంగా మాట్లాడడం సరికాదన్నారు. బుధవారం, పఠాన్ చెరు మండలం, రుద్రారంలోని, సిద్ది గణపతి దేవాలయ, ఆవరణలో బీఆర్ఎస్ మెదక్ లోక్ సభ ఎన్నికల ప్రచార రథాలను హరీష్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మార్పు కావాలని అధికారంలోకి వచ్చి ప్రజలను మాయచేస్తోందన్నారు.

మిగతా 2లో..



## మాదిగలను దూరం చేసుకోవడం సరికాదు

**గతంలో ఏ సిఎం మాదిగలను దూరం పెట్టలేదు**

**మాజీమంత్రి మోత్కుపల్లి శాపనాలు**

హైదరాబాద్,ఏప్రిల్10: తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో మాదిగ జాతికి కాంగ్రెస్ పార్టీ ఒక్క టికెట్ కూడా కేటాయించకపోవడం దురదృష్టకరమని ఆ పార్టీ నాయకుడు మోత్కుపల్లి నర్సింహులు ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగలను అంటరానివారిగా చూడొద్దని రేవంత్ రెడ్డిని మోత్కుపల్లి హెచ్చరించారు. చాలా బారువెక్కిన హృదయంతో మాట్లాడుతున్నాను. నీతి నిజాయితీగా బతికిన నేను ఈసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని పార్టీలో చేరాను. నాకు ఎమ్మెల్యే టికెట్ రాకపోయినా బాధపడలేదు. కానీ మొత్తం మాదిగ జాతిని దూరం పెట్టడం దురదృష్టకరం.



మిగతా 2లో..

## కరువుకు కారణం నాటి కేసీఆర్ ప్రభుత్వమే

**కావాలనే తప్పుదోవపట్టించే నాటకాలు**

**బిఆర్ఎస్‌పై మంత్రి కొండా సురేఖ ఆగ్రహం**

మెదక్,ఏప్రిల్10: రైతుల పంటలు ఎండిపోవడానికి కారణం గత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మంత్రి కొండా సురేఖ విమర్శించారు. గత ఏడాదిగా ప్రణాళిక లేకుండా నాటి ప్రభుత్వం ప్రవర్తించినందువల్లనే కరువు వచ్చిందని అన్నారు. అవినీతి అక్రమాలు వెలుగు చూడడంతో బిఆర్ఎస్ తప్పించుకునే క్రమంలో కరువు డ్రామాలు ఆడుతోందని

మిగతా 2లో..

## ఎమ్మెల్యే సంజయ్‌కు కేసీఆర్ పరామర్శ

జగిత్యాల,ఏప్రిల్10: జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా సంజయ్ కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చారు. ఎమ్మెల్యే తండ్రి, ప్రముఖ న్యాయవాది హనుమంతరావు(85) ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన సంగతి తెలిసిందే. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో హనుమంతరావు న్యాయవాదిగా పనిచేశారు. ఎంతోమంది పేదలకు న్యాయ సహాయం అందించారు. ఇక కేసీఆర్ వెంట హరీశ్‌రావు, వేముల ప్రశాంత్ రెడ్డితో పాటు పలువురు నాయకులు ఉన్నారు.



## మాదిగలను దూరం చేసుకోవడం
# సరికాదు

మొదటిపేజీ తరువాయి..

17 లోక్‌సభ స్థానాల్లో మూడు ఎస్సీలకు రిజర్వ్ చేయబడ్డాయి. వాటిలో ఒక్క సీటు కూడా మాదిగలకు కేటాయించలేదు. మాదిగ కులానికి సీట్లు లేవన్నట్లు వ్యవహరించడం సరైన పద్ధతి కాదు. ఇలా మమ్మల్ని దూరం పెడితే కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు ఏంటి..? అని మోత్కుపల్లి ప్రశ్నించారు. నేను చాలా మంది ముఖ్యమంత్రులను చూసాను. కానీ రేవంత్ రెడ్డిలా మాదిగలను దూరం పెట్టినవాళ్లను చూడలేదు. సీఎంను, మంత్రులను అడుగుతున్నా.. మీకిది న్యాయమేనా..? కేసీఆర్ మాదిగలకు టికెట్లు ఇచ్చారు. కానీ కాంగ్రెస్ ఎందుకు మాదిగలను దూరం పెడుతోంది. ఇది కాంగ్రెస్‌కు నష్టం చేస్తుంది. రేవంత్ రెడ్డికి అన్నగా ఈ మాట చెబుతున్న.. ఎవరో చెప్పిన మాటలు విని మాదిగలకు అన్యాయం చేయొద్దు. మాదిగలకు టికెట్లు ఇవ్వకపోవడం చారిత్రాత్మక తప్పు. రేవంత్ రెడ్డి ఆలోచించుకొని, తన తప్పును సరిదిద్దుకోవాలని మోత్కుపల్లి నర్సింహులు సూచించారు. ఊాదిగలకు జరుగుతున్న అన్యాయంపై మాట్లాడుదామంటే సీఎం నాకు సమయం ఇవ్వడం లేదు. మాదిగ జాతికి న్యాయం చేయండి. నేను మానసికంగా కృంగిపోతున్నా. మాదిగలకు జరుగుతున్న అన్యాయం చూస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయి. రాష్ట్రంలో ఉన్న ప్రతి మాదిగ బాధపడుతున్నాడు. ఒకే కుటుంబంలో రెండు, మూడు టికెట్లు ఇవ్వాల్సిన అవసరం ఏముంది.? ఒక్క సీటుకు కూడా మా మాదిగలు అర్హులు కారా..? మాదిగ కులానికి పార్లమెంట్‌లో కూర్చునే అవకాశం కల్పించండి. మమ్మల్ని అంటరానివారిగా చూడొద్దు. తాను వరంగల్ ఎంపీ సీటు కోసం దరఖాస్తు చేసుకున్నా అని మోత్కుపల్లి పేర్కొన్నారు.

## నర్సింహులపేట ఎస్ఐ
# సతీష్‌పై కేసు

మొదటిపేజీ తరువాయి..

నర్సింహపురం గ్రామానికి చెందిన మేకరబోయిన నాగేశ్వర్ అయన తమ్ముడు బ్రమ్మేష్ గత నెల 27 నా ఇచ్చిన ఫిర్యాదుపై ఈ మేరకు కేసు నమోదైంది. అలాగే జర్నలిస్ట్ నాగేశ్వర్ చేతులు విరగొట్టినందున మరో కేసును మోదు చేసినట్లు పేర్కొంది. గత నెల 15 తేది రాత్రి ఎస్. ఐ దాడి చేసి గాయపరిచి వారి మీదే అక్రమ కేసు పెట్టడని బాధితులు మేకరబోయిన నాగేశ్వర్, మేకరబోయిన బ్రమ్మేశ్ లు హక్కుల సంఘంనకు ఫిర్యాదు చేశారు. ప్రాథమిక విషయాలు పరిశీంచి మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట ఎస్ఐ గంద్రాతి సతీష్ పై కేసు మానవ హక్కుల ఉల్లంఘన కేసు నమోదు చేసినట్లు తమకు సమాచారం వచ్చినట్లు బాధితులు తెలిపారు. రాష్ట్ర డిజిపి, జిల్లా ఎస్పీకి ఈ మేరకు సమాచారం ఇచ్చారు. నర్సింహులపేట ఎస్. ఐ గంద్రాతి సతీష్ ఒక జర్నలిస్ట్, అతని సోదరుడిపై ఇద్దరిపై దాడి చేసి సుమారు 25 రోజులు అయిన ఎలాంటి చర్యలు పోలీస్ శాఖ చేపట్టకపోవడపై తెలంగాణ ప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి. వై. గిరి ఆవేదన వ్యక్తం చేశారు.

## కరువుకు కారణం నాటి కేసీఆర్ ప్రభుత్వమే

మొదటిపేజీ తరువాయి..

అన్నారు. రైతులకు కరువు ఎలా, ఎప్పుడు వస్తుందో తెలియని అమాయకులు కారని అన్నారు. కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిర్వహించిన మెదక్ పార్లమెంట్ స్థాయి ఎన్నికల సన్నాహక సమావేవంలో ఆమె పాల్గొన్నారు. రైతుల పంటలు పండుతున్నాయంటే కారణం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన నాగార్జునసాగర్ సాగర్ ప్రాజెక్టుతోనే అన్నారు. రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. గత కేసీఆర్ ప్రభుత్వం వాళ్ల కుటుంబం, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల కోసమే పని చేసిందన్నారు. గత ప్రభుత్వం పాలనలో పూర్తిగా విఫలమైందన్నారు. మరోసారి మోసం చేసేందుకు కేసీఆర్ ప్రజల వద్దకు వస్తున్నారని, ఆయన మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలుచేసి తీరుతుందన్నారు

## హుజూరాబాద్‌లో చెల్లని రూపాయి ఈటల

మొదటిపేజీ తరువాయి..

మీ అందరికి ఒక్కటే మాట చెబుతున్నా.. హుజురాబాద్ నియోజకవర్గంలో చెల్లని రూపాయి.. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ఎలా చెల్లుతుందనేది ఆలోచించండి. 20




ఏండ్లు హుజురాబాద్ ఎమ్మెల్యేగా ఉండి అభివృద్ధి చేయలేదు. హుజురాబాద్ ప్రజలను మోసం చేసిండు.. గజ్వేల్ ప్రజలను మోసం చేసిండు. అన్నం పెట్టిన కేసీఆర్‌ను మోసం చేసిండు. ఇవాళ మల్కాజ్‌గిరిలో మిమ్మల్ని మోసం చేయడానికి వస్తుండు తస్మాత్ జాగ్రత్త అని కౌశిక్ రెడ్డి హెచ్చరించారు.తాను సంపాదించుకున్న అక్రమ సొమ్మును కాపాడుకునేందుకు బీజేపీ అభ్యర్థిగా మల్కాజ్‌గిరిలో పోటీ చేస్తున్నాడు ఈటల రాజేందర్. భూములను కాపాడుకోవాలని వచ్చాడు. దయచేసి ఈ విషయాన్ని మరిచపోవద్దు అని కౌశిక్ రెడ్డి సూచించారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. దేవుడిని మొక్కుతా.. నమ్ముతా.. గుడి కట్టాలని చెబుతున్నారు. 20 ఏండ్లలో ఏ ఒక్కనాడు కూడా బొట్టు పెట్టుకోలేదు రాజేందర్. సిగ్గు లేకుండా ఇవాళ దేవుడి గురించి మాట్లాడుతున్నాడు. ఆయనకు ఇంగ్లీష్, హిందీలో మాట్లాడటం రాదు. కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డికి కూడా ఇంగ్లీష్, హిందీలో మాట్లాడటం రాదు. మరి వీరు పార్లమెంట్‌లో ఏం మాట్లాడుతారు. అదే రాగిడి లక్ష్మారెడ్డికి ఇంగ్లీష్, హిందీలో అద్భుతంగా మాట్లాడుతారు.. పక్కా లోకల్ వ్యక్తి అయిన అతను మీ గొంతుకగా పార్లమెంట్‌లో మాట్లాడుతారు. కాబట్టి ఆలోచించి ఓటు వేయాలని కౌశిక్ రెడ్డి కోరారు. గులాబీ శ్రేణులకు కేసీఆర్, కేటీఆర్ అండగా ఉంటారు. నా చేతులు జోడించి చెబుతున్నాను.. కొట్లాడుదాం. అధైర్య పడొద్దు. రేవంత్ రెడ్డితో ఏం కాదు. రేవంత్ అమ్ముడుపోయే వ్యక్తి. పార్లమెంట్ సభ్యుడిగా ఈ ఐదేండ్లలో ఏనాడైనా ముఖం చూపించాడా..? ఒకసారి ఆలోచించండి. సునీతకు మల్కాజ్‌గిరితో ఏం సంబంధం. బీజేపీతోని కుమ్మక్కై డమ్మీ అభ్యర్థి సునీతను నిలబెట్టి ఈటలను గెలిపించేందుకు రేవంత్ ఎ÷–లాన్ చేశారు. సేమ్ హుజురాబాద్ బై ఎలక్షన్స్‌లో ఏం చేసిండో.. మల్కాజ్‌గిరిలో అదే చేయబోతుండు. తస్మాత్ జాగ్రత్త. ఆనాడు నేను కాంగ్రెస్ పార్టీలో ఉన్నాను. ఉప ఎన్నికలో అభ్యర్థిగా నేను ఉండాలి. కానీ ఇదే ఈటలతో రూ. 25 కోట్లు తీసుకొని అమ్ముడు పోయాడు రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ బీజేపీ అభ్యర్థి గెలుస్తాడని చెప్పారు. ఇక లాభం లేదని చెప్పి నేను బీఆర్ఎస్‌లో చేరాను. డమ్మీ అభ్యర్థి బల్మూరి వెంకట్‌ను పోటీలో పెడితే.. 2500 ఓట్లు వచ్చాయి. ఈటల గెలిచాడని గుర్తు చేశారు కౌశిక్ రెడ్డి.

#### వందరోజుల్లో రెండువందల రైతుల
# ఆత్మహత్యలు

మొదటిపేజీ తరువాయి..

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి లోకల్ కాదంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆయన తెల్లాపూర్‌లోనే ఉంటున్నారని, అభ్యర్థి గుణగణాలు చూసి ప్రజలు ఓటేయాలని సూచించారు. పార్లమెంట్‌లో మన సమస్యలపై గళం విప్పే వాళ్లు కావాలా?.. గులాం గిరి చేసే వారు కావాలో? ప్రజలు నిర్ణయించుకోవాలని హరీష్ రావు అన్నారు. 2004 నుంచి ఇప్పటి వరకు గులాబీ జెండా మెదక్ పార్లమెంట్‌లో ఎగురుతోందన్నారు. మళ్లీ బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటులో గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ ఎంత ఎత్తుకు లేసిందో.. అంతగా తుస్సుమనిపించిందన్నారు. వందరోజుల్లో హమీలు నెరవేరుస్తామని చెప్పినా.. ఇప్పటికీ ఎలాంటి హమీలు నెరవేరలేదని హరీష్ రావు విమర్శించారు. ఇప్పటికే పేద మహిళలకు ఫించన్లు ఇస్తామన్న రేవంత్ రెడ్డి 42 లక్షల మందికి బాకీపడ్డారన్నారు. నిరుద్యోగ భృతి, పేద మహిళలకు ఫించన్లు ఇచ్చిన తరువాతే కాంగ్రెస్ పార్టీ ఓట్లు ఆడగాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులు, రైతులకు రుణమాఫీలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని హరీష్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు.పటాన్ చెరులోని రుద్రారం గ్రామ పరిధిలో గణెళిష్ గడ్డకు మనకు అచ్చొచ్చిన స్థలమని ఎంపి గెలుపు పక్కా అని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు తెలిపారు. మెదక్ పార్లమెంటులో 2004 నుండి 2024 వరకు బిఆర్ఎస్ పార్టీ గెలిచిందన్నారు. కాంగ్రెస్ పాల పొంగు లెక్క అయ్యిందని, హామీలు ఇచ్చి కాంగ్రెస్ మొత్తం మరిచి పోయిందని, హామీలు అమలు చేయక ముఖం చాటేసిందని, ప్రభుత్వం వచ్చి 125 రోజులు అయినా రుణమాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. పదివేల రూపాయలు మా అక్కా చెల్లలకు చెల్లించాకే కాంగ్రెస్ ఓటు హక్కు అడగాలని, పింఛన్లు ఇవ్వకుండా చోద్యం చూస్తున్నారని, నిరుద్యోగ భృతి మీద రోజుకో మాట మాట్లాడుతున్నారని, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీ సాక్షిగా అబద్ధం చెప్పారని దుయ్యబట్టారు.

రైతులకు హామీలు ఇచ్చి మోసం చేశారని, అభయహస్తం



అక్కరకు రాని హస్తం అయ్యిందని ఎద్దేవా చేశారు. కెసిఆర్ కిట్టు బంద్ అయ్యిందని, తిట్లు వచ్చాయని, వరికి 500 బోనస్ ఇవ్వలేదు అని అడిగారు. 15 వేల బోనస్ ఇస్తామని ఇప్పటివరకు ఇవ్వలేదని, భాష, సంస్కారం ఉండాలి కదా అని, వంద రోజుల కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతులు చనిపోయారని, ఫేక్ వార్తలతో ఎన్నో రోజులు ఉండరని, మీలాంటి వారికి గుణపాఠం తప్పదని హరీష్ రావు హెచ్చరించారు. మొన్నటి ఎన్నికల్లో 38 వేల ఓట్ల మెజార్టీతో మహిపాల్ రెడ్డిని గెలిపించారని, పటాన్ చెరులో ఉంటారని, రేపు ఎంపిగా వెంకట్రామిరెడ్డి ఉమ్మడి మెదక్ కు సేవలు అందిస్తారని చెప్పారు. గల్లీ గల్లి తెలిసిన వ్యక్తి వెంకటాామిరెడ్డి అని, పార్లమెంట్ లో తెలంగాణ గళం విప్పుతాడని, ఎంతో మందికి సాయం చేశారని, వంద కోట్లతో విద్యా నిధి ఏర్పాటు చేశారని, బిజెపి నేత రఘునందన్ మంచిగా పని చేస్తే దుబ్బాకలో ఎందుకు గెలవలేదని ప్రశ్నించారు.

ఎన్నో హామీలిచ్చి అమలు చేయలేదని, అందుకే రఘునందన్ ను 54 వేల ఓట్లతో ఓడించారని ఎద్దేవా చేశారు. వెంకట్రామి రెడ్డి అధికారికంగా అద్భుతమైన సేవలు అందించారని, పని చేసే కష్టపడే మనస్తత్వం ఉన్న వ్యక్తి అని హరీష్ రావు ప్రశంసించారు. టాన్ చెరు అభివృద్ధికి గళం విప్పుతారని, గళం ఎత్తేవారు కావాలా? గులాం గిరీ చేసే వారు కావాలా? అని అడిగారు. భవిష్యత్తులో అధికారం లోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీ అని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలు బుద్ధి చెబుతారన్నారు.

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఉగాది పండుగ శుభాకాంక్షలు
## తెలిపిన మాజీ మోమిన్ పేట్ మండల అధ్యక్షులు వేమారెడ్డి



మోమిన్ పేట్ ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) దుర్గం చెరువు కాంగ్రెస్ పార్టీ పెద్దలకు నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.మోమిన్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరికీ పేరు పేరునా ఉగాది శుభాకాంక్షలు దుర్గం చెరువు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పెద్దలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు..

## పరిగి పట్టణ ప్రజలకు ఈద్ ముబారక్
### – మీర్ మెహెముద్ అలి, మీర్ తాహేర్ అలి



పరిగి, ఏప్రిల్ 10 : (ప్రజా జ్యోతి) ముస్లింల అత్యంత పవిత్రమైన పండుగ రంజాన్ నెల కఠిన నియమాలు, ఉపవాస దీక్షలు భక్తి శ్రద్ధలతో పూర్తి చేసుకొని బుధవారం సాయంత్రం నెలవంక కనిపించడంతో నేడు ముస్లింలు రంజాన్ పండుగ ఈద్ ఉల్ ఫిత్ర్ జరుపుకుంటున్న సందర్భంగా పరిగి ముస్లిం సోదరులకు అలాగే పట్టణ ప్రజలకు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి కోఆప్షన్ మెంబర్ మీర్ మెహెముద్ అలి, మున్సిపల్ కౌన్సలర్ మీర్ తాహేర్ అలి రంజాన్ పండుగ ఈద్ ఉల్ ఫిత్ర్ శుభాకాంక్షలు తెలిపారు. అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలని మనసారా కోరుకున్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతన కలయికే రంజాన్ మాసం విశిష్టత అన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ పండుగ ఒక ముగింపు వేడుక అని, మానవాళికి హితాన్ని బోధించే రంజాన్ పండుగ.. సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని రంజాన్ పండుగ యొక్క విశిష్టతను తెలిపారు.

## ఈద్గా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ కోటిరెడ్డి
### – తాండూరు డిఎస్పి బాలకృష్ణ రెడ్డి



తాండూర్ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి :- రంజాన్ పండుగను పురస్కరించుకొని పటన శివారులోని చెన్గేష్ పూర్ రోడ్డు మార్గంలో గల ఈద్గా స్థలాన్ని వికారాబాద్ ఎస్పి నంద్యాల కోటిరెడ్డి, తాండూర్ డిఎస్పి బాలకృష్ణారెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ పండుగ సందర్భంగా గత ముప్పై రోజులుగా ఉప వాస దీక్షలు చేపట్టిన ముస్లిం రంజాన్ పండుగ ఆ రోజున ఉదయం ప్రత్యేకంగ నమాజ్ (ప్రార్థన )చేసే ఈద్గా స్థలంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నివిధాలా ఏర్పాట్లు చూడాలని అధికారులను ఆదేశించారు.ఇట్టి కార్యక్రమంలో ఎస్పీతోపాటు సిఐలు అశోక్ కుమార్, సంతోష్ కుమార్, ఎస్సైలు విఠల్ రెడ్డి ముస్లిం పెద్దలు కమిటీ చైర్మన్ యూసఫ్ ఖాన్ సభ్యులు తదితరులు ఉన్నారు

## ఉదయం 10 గంటలనుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పశువులను నీడలో ఉంచండి
### – పశువుల డాక్టర్ శ్రీ ప్రియ

నవాబుపేట్ ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) ఉదయము 10 గంటల నుండి సాయంత్రము నాలుగు గంటల వరకు పశువులను నీడలో ఉంచాలని నవాబుపేట్ మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామానికి చెందిన పశువుల డాక్టర్ శ్రీ ప్రియ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎండ యొక్క ఉష్ణోగ్రత రోజు రోజుకు పెరుగుతుండడంతో పశువులు ఎండలో తిరిగితే అనారోగ్యం వచ్చే అవకాశం ఉందని అన్నారు. మేకలు గొర్రెలు గేదెలు ఆవులు వీటన్నిటి ఉదయమే మేతకు తీసుకువెళ్లి 10 గంటల లోపు నీడకు వచ్చేలా చూడాలని తెలిపారు. పాలిచ్చే గేదెలు ఆవులను శ్రద్ధతో ఎక్కువ నీడలో ఉండే విధంగా చూడాలన్నారు. ఎండ సమయంలో గేదెలను ఆవులను నీటి ద్వారా శుభ్రము చేయాలన్నారు. పాలిచ్చే వాటిని ఎంత చల్లదనంలో ఉంచితే అంత మంచిదని నీటిలో శుభ్రపరుస్తూ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటే ఆ పశువులు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా మంచి పాలిస్తాయని కూడా తెలిపారు. ఈ ఎండాకాలం అని రోజులు రైతులు తమ పశువులను ఎక్కువ శాతం ఉదయం 10 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నీడలో ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు



### గృహప్రవేశానికి హాజరై
## ఆశీర్వదించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



నవాబుపేట్ ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) నవాబు పేట్ మండల పరిధిలోని చిరిగిద్ద గ్రామంలో బుధవారం జరిగిన గృహప్రవేశానిలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొనడం జరిగింది. బి ఆర్ ఎస్ పార్టీ యూత్ నాయకుడు గణపురం శాంత్ కుమార్ నిర్వహించిన గృహప్రవేశానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, మెథడిస్ట్ చర్చ్ స్థానిక పాస్టర్ భాస్కర్ ,లెమన్ పరమయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## వికారాబాద్ నుండి దైవ సేవకులు పీటర్ కార్యక్రమాన్ని జరిపారు



మోమిన్ పేట.(ప్రజా జ్యోతి) ఏప్రిల్ 10 సామెల్ అఖిల కూతురు యొక్క ఫంక్షన్ను ముఖ్య అతిథిగా సీఎం.నరసింహులు కుటుంబంతో నీల్ ను ఆశీర్వదించారు ఈ యొక్క కూతురు ఫంక్షన్కు హాజరయ్యారు ఆయన రావడంతో సామేలు యొక్క పుట్టినరోజు ఎంతో సంతోషపడ్డారు హెచ్ఎం నర్సింలు మోమిన్ పేట్. పాపయ్య గోవిందు రాములు రక్తసంబద్దులు బంధువులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు

## అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ రంగంలో కేబీసీ గ్లోబల్ లిమిటెడ్

KARDA CONSTRUCTIONS
BUILDERS & DEVELOPERS
(KBC GLOBAL LTD)

హైదరాబాద్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) : జాతీయ, అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ రంగంలో ప్రధాన పోటీదారుగా కేబీసీ గ్లోబల్ లిమిటెడ్(గతంలో కర్ద కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్) నిలవనుందని కేబీసీ గ్లోబల్ లిమిటెడ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ నరేష్ కర్దా బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ నిర్మాణ, రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ రంగాల్లో పేరుగాంచిన కేబీసీ గ్లోబల్ లిమిటెడ్ జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో తన వ్యూహాత్మక విస్తరణ ప్రణాళికలను ప్రకటించినట్లు తెలిపారు. 2007లో ఏర్పాటు చేసిన ఈ కంపెనీ రియల్ ఎస్టేట్ పరిశ్రమలో గణనీయమైన ప్రగతి సాధించిందన్నారు. దేశంలో నివాస, నివాస-కార్యాలయ ప్రాజెక్టుల డెవలప్‌మెంట్, అమ్మకాలలో ప్రత్యేకత సాధించిందని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో ముందున్న అవకాశాలు తమకు ఎంతో ఆశాజనకంగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు.

## 'వానిష్ ది డిఫరెన్స్' క్యాంపైన్ విడుదల చేసిన వానిష్




హైదరాబాద్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) : విప్లవాత్మకమైన సూత్రీకరణతో వేనిష్ తమ గార్మెంట్స్ సమస్యలకు వినియోగ దారులకు నిరంతరం పరిష్కారాలను చూపించే లక్ష్యంతో సరికొత్త 'వానిష్ ది డిఫరెన్స్' క్యాంపైన్ ను విడుదల చేసినట్లు హైజీన్, రెకిట్-దక్షిణ ఆసియా రీజనల్ మార్కెటింగ్ డైరెక్టర్ సౌరభ్ జౌన్ బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పిల్లల నేపథ్యంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కర్ని సమానంగా గౌరవించాలనే ఉద్దేశంతో యూనిఫాం కోడ్ అమలు చేయబడుతుందని, దురదృష్టవశాత్తు అదే యూనిఫాం నేడు అసమానతలకు కారణంగా నిలిచిందని అన్నారు. ఈ వైరుధ్యాన్ని గుర్తించి వేనిష్ తో సానుకూలమైన మార్పును చూసామన్నారు. హవాస్ వరల్డ్ వైడ్ ఇండియా ఛీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ అనుపమ రామస్వామి మాట్లాడుతూ విద్యార్థుల నేపథ్యాలతో సంబంధం లేకుండా వారిలో సమానత్వం భావాన్ని ప్రోత్సహిస్తాయని అన్నారు. ఆకర్షణలేని యూనిఫాం ఏ చిన్నారికైనా అవకాశాన్ని కోల్పోవడానికి కారణంగా మారకూడదనేదే ఈ క్యాంపైన్ లక్ష్యం అన్నారు.

# తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది పర్వదిన ఉత్సవాలు



కూకట్‌పల్లి, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) : తెలుగు నూతన సంవత్సర సందర్భంగా ట్రయాంగిల్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది పండుగ ఉత్సవాలు అమెరికా నార్త్ కెరలిన కేరి ఆడిటోరియంలో ఉగాది పండుగ ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాంగం, భరతనాట్యం, కూచిపూడి, కల్చరల్ డాన్స్ ప్రోగ్రాములు డాన్స్ టీచర్ సత్య లత ఆధ్వర్యంలో చిన్నారుల నృత్య ప్రదర్శన చూపర్లను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రామకృష్ణ వెల్ఫేర్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి పాల్గొని చిన్నారుల డాన్స్ ప్రోగ్రాం ను తిలకించారు. డ్యాన్స్ టీచర్ సత్య లత ని చిన్నారులు కొండదురుహానిక తన్వి, అన్విక శాన్వి, జశ్రిత తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు కొండ రవికుమార్, వెంకట్, వేణు, విష్ణు, భరత్ కేఫ్, విజయ్, ప్రణతి, లక్ష్మి, నవత, శృతి, రమణి తదితరులు పాల్గొని ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాలనీవాసులకు ఉగాది పచ్చడి తో పాటు సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పురేందర్ రెడ్డి మాట్లాడుతూ అమెరికాలో తెలుగువాళ్లు ఇలాంటి కార్యక్రమము నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అని ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీచర్ సత్య లత కి చిన్నారులకు కమిటీ సభ్యులకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

### హిందూ, ముస్లిం, క్రిస్టియన్స్ సబ్బండ వర్గాల

## మద్దతు ప్రధాని నరేంద్ర మోడీ కే.. ఫీర్ ఏక్ బార్ మోడీ సర్కార్..

- కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా డోర్ టు డోర్ ప్రచారం
- ప్రారంభించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్



కూకట్ పల్లి, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) : చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంటెస్టెంట్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ కాలనీలో డివిజన్ అధ్యక్షులు భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ ఇన్చార్జి రవికుమార్ యాదవ్, కన్వీనర్ రాఘవేంద్రరావు, కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు, నరేష్, నరేందర్ రెడ్డి, మణి భూషణ్, కేశవ్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశ శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా దేశాన్ని, రాష్ట్రాలను ఎంతో అద్భుతంగా చూసుకుంటూ సబ్బండ వర్గాల వారికి న్యాయం చేసే విధంగా సుపరిపాలన అందిస్తున్న నరేంద్ర మోడీ ని వారు బలపరిచిన చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని భారతీయ జనతా పార్టీ తరఫున భారీ మెజార్టీతో గెలిపించి మరొక్కసారి మోడీ సర్కార్ రావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. విద్యార్థులు, విద్యావేత్తలు, అనుభవజ్ఞులు, శాస్త్రజ్ఞులు, వివిధ రంగాలలో పరిజ్ఞానం ఉన్న మేధావులు ఈ దేశం బాగుండాలంటే మళ్లీ మోడీ సర్కారే రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి డివిజన్ ముఖ్య నాయకులు, డివిజన్ పదాధికారులు, మహిళా మోర్చా ,యువ మోర్చా, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ

## పథకాల అమలును విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- మల్కాజ్గిరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి
- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

కూకట్ పల్లి, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) : రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలును విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ%శ% కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కార్యకర్తలకు సూచించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం సునీత మహేందర్ రెడ్డి బాలానగర్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, డివిజన్ అధ్యక్షులు, పార్టీ నాయకులతో నియోజకవర్గంలో జరుగుతున్న ప్రచారంపై ఆమె చర్చించారు. ఈ సందర్భంగ సునీత మహేందర్రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా కాంగ్రెస్ పార్టీ పట్ల సానుకూల దృక్పథం ఏర్పడుతుందని తద్వారా పార్టీ విజయం సులభం అవుతుందన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో సునీతా మహేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఆమె కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి బండి రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం పార్టీని కార్యకర్తలను సమన్వయం చేస్తూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని, సునీత గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ మాదిగలను మోసం చేసింది

- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చావు దప్పు కొట్టి ఓడిస్తాం
- కాంగ్రెస్ పార్టీ మాదిగల ద్రోహి
- 70 లక్షలు ఉన్న మాదిగలకు ఒక్క సీట్ ఇవ్వరా?
- పార్లమెంటు సీట్లలో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు తీవ్ర అన్యాయం
- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ
- ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం



చేవెళ్ల ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగలను నమ్మించి మోసం చేసిందని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కాడిగళ్ల ప్రవీణ్ కుమార్ మాదిగ అన్నారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఎమ్మార్పీఎస్ శంకర్ పల్లి మండల అధ్యక్షులు బండ్లగూడెం శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ కార్యదర్శి బ్యాతల శివ శంకర్ మాదిగ ఎమ్మెస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాని భాను ప్రసాద్ మాదిగ పాల్గొని వారు మాట్లాడుతూ... 70 లక్షలు ఉన్న మాదిగలకు మూడు పార్లమెంట్ సీట్లలో ఒక సీటు కూడా ఇవ్వకుండా మాదిగలను మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. దళితుల్లో 20% ఉన్న మాలలకు రెండు సీట్లు కేటాయించి, ఊరుకొక్కరు లేని బైండ్ల కులానికి ఒక సీటు ఇచ్చిన రేవంత్ రెడ్డి, దళితుల్లో 75% గల మాదిగలకు ఒక్క సీటు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ లో మల్లు కుటుంబానికి, గడ్డం వివేక్ కుటుంబానికి ఉన్న విలువ మాదిగ జాతికి లేదని, అందుకు కేటాయించిన ఎంపీ స్థానాలే సాక్ష్యమని అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానానికి స్థానికేతరుడైన ఉన్నా, స్వయంగా డిప్యూటీ సీఎం సోదరుడైనా, తాను కేబినెట్ హోదాతో ఢిల్లీలో తెలంగాణ ప్రత్యేక ప్రతినిధిగా నియమించబడి ఉన్నా కూడా మల్లు రవి కే అట్టి స్థానాన్ని కేటాయించడం, అదే విధంగా పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో రెండు నియోజకవర్గాల నుండి ఒకే కుటుంబం నుంచి గడ్డం వివేక్, గడ్డం వినోద్ లు చెన్నూరు, బెల్లంపల్లి నుంచి ఎమ్మెల్యేలుగా ఉన్నా మళ్లీ ఆ పార్లమెంట్ స్థానాన్ని వారి కుటుంబానికే ఇప్పించుకోవడం, వరంగల్ లో మాదిగలను రాజకీయంగా అడుగడుగునా అనిచివేసిన రాజకీయ అవకాశవాది, ఊరికి ఒక్కరు లేని బైండ్ల కులానికి చెందిన శ్రీహరి కుటుంబానికి ఇవ్వడం చూస్తుంటే అది అర్థం అవుతుందని గుర్తు చేశారు. తెలంగాణ లో నాలుగు శాతం జనాభా కలిగిన తమ రెడ్డి కులానికి ఆరు సీట్లను కేటాయించుకున్న రేవంత్ రెడ్డి, 12 శాతం జనాభా గల మాదిగలకు స్థానమే లేకుండా చేయడం, 50% జనాభా కలిగిన బీసీలకు 2 స్థానాలే కేటాయించి బీసీలకు మాదిగలకు ద్రోహం చేశాడని, కాంగ్రెస్ ముమ్మాటికీ ప్రజా ప్రభుత్వం కాదని రెడ్ల, మాలల ప్రభుత్వమేనని అన్నారు. మాదిగలకు ద్రోహం చేసిన పార్టీలన్నీ కాలగర్భంలో కలిసిపోయాయని ఇదే ధోరణిని అవలంబిస్తే కాంగ్రెస్ పార్టీకి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ తమ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని రెండు పార్లమెంట్ స్థానాలను మాదిగలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎంపి స్థానాల్లో మాదిగలకు ఒక్క సీటు కూడా కేటాయించని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు అడగడానికి వస్తే తరిమేయాలని అన్నారు.రేవంత్ రెడ్డి వైఖరికి నిరసనగా పది రోజుల పాటు నిరసన కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చన్నగల్ల నర్సింలు మాదిగ, ఎం ఎస్ ఎఫ్ శంకర్ పల్లి మండల కన్వీనర్ దప్పు శ్రీకాంత్ మాదిగ కో కన్వీనర్ మనోజ్ మాదిగ మొయినాబాద్ మండల కన్వీనర్ కొండిగారి మహేందర్ మాదిగ కో కన్వీనర్ రాజు మాదిగ, చేవెళ్ల మండల అధ్యక్షులు ఊరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ, ఉపాధ్యక్షులు చేవెళ్ల మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

### క్లాస్మేట్ క్లబ్ వ్యవస్థాపకులు

## శ్రీవాస రాఘవేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ




కొత్తూరు ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) కొత్తూరు మండలంలోని ప్రాథమిక పాఠశాలలో క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్షల దృష్ట్యా విద్యార్థిని, విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నేటి సమాజంలో విద్యార్థిని విద్యార్థులకు విద్య ఎంతో కీలకమని నేటి విద్యార్థులు రేపటి పౌరులని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్లు అంగూర్ నాయక్,గోప్యా నాయక్,క్లాస్మేట్ క్లబ్ పుణ్యవతి,డివి పద్మజ,సెక్రటరీ, క్లాస్ మెంట్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### మైసమ్మ నగర్ బి బ్లాక్‌లోని ట్రాన్స్ఫార్మర్‌కి

# ఎర్తింగ్ అదకపోవడంతో కరెంట్ కష్టాలు

– అధికారులకు సూచన మేరకు ట్రాన్స్ఫార్మర్ చుట్టూ చెట్లను తొలగించిన కాలనీవాసులు



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) :** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మైసమ్మ నగర్ బి బ్లాక్ లోని ట్రాన్స్ఫార్మర్ తరచూ కరెంటు పోవడంతో ఇబ్బందులకు గురవుతున్న కాలనీవాసులు అధికారులకు వారి సమస్యను వివరించారు. విద్యుత్ అధికారుల సలహా మేరకు మైసమ్మ నగర్ బి బ్లాక్ సృజన వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు పిల్లి. ఆంజనేయులు ఆధ్వర్యంలో వేసవికాలం దృశ మండుతున్న ఎండల కారణంగా నీరు, ఉప్పు లేక ఎర్తింగ్ అందకపోవడంతో అధికారుల సహాయంతో ట్రాన్స్ఫారం చుట్టూ చెట్లను తొలగించి, నీరు, ఉప్పును వేశారు. నీరు లేకపోవడం వల్ల పలుమార్లు ఫీజు కొట్టేస్తుందని దాని వలన ట్రాన్స్ఫార్మర్ కి నీరు, ఉప్పు వేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ పిరెడ్డి, నరసింహా, రాములు, వెంకట్రావు, రమేష్, రవి, సురేష్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరేళ్లలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఊరేగింపు శోభాయాత్ర



**చేవెళ్ల ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం ఊరెళ్ల గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ నూతన గుడి ప్రారంభోత్సవానికి ఎల్లమ్మ దేవి విగ్రహ ఊరేగింపు ఉత్సవాన్ని గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు.గ్రామానికి చెందిన చాకలి ప్రవీణ్ తన వంతు సహాయంగా అమ్మ వారి ఊరేగింపు కు తన సొంత ఖర్చులతో "డి జె" ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు యువకులు నృత్యాలతో అమ్మవారి ఊరేగింపును హనుమాన్ టెంపుల్ నుండి నూతనంగా ఏర్పాటు చేసిన రేణుక ఎల్లమ్మ గుడి వరకు ర్యాలీగా వెళ్లి విగ్రహాన్ని తీసుకు వెళ్ళి వేద పండితుల తో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో చేవెళ్ల వైస్ ఎంపీపీ కర్నె శివ ప్రసాద్, ఊరెళ్ల మాజీ సర్పంచ్ మహమ్మద్ జహంగీర్, మాజీ ఉప సర్పంచ్ సునుగంటి విట్టలయ్య, కావలి నర్సింలు, ఆలూరు నర్సింలు, బాయికాడి యాదయ్య, డప్పు శివయ్య, కావలి ప్రభు, కర్నె వీరేష్, కావలి రామచంద్రయ్య, తమ్మలి నగేష్, చాకలి నర్సింలు, కావలి శ్రీను, గూడెపు ప్రవీణ్, చేవెళ్ల వెంకటేష్, ఏర్పుల రాజు, కావలి కర్నాకర్, ఉబ్బటి బీరప్ప గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

### చిలుకూరు బాలాజీ ఆలయం

# నుంచి ఎంపీ రంజిత్ రెడ్డి ఎన్నికల ప్రచారం ప్రారంభం



**మొయినాబాద్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ నగర వ్యాప్తంగా ఎంతోగానో ప్రాచుర్యం పొందిన చిలుకూరు బాలాజీ దేవస్థానం నుంచి చేవెళ్ళ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ జి.రంజిత్ రెడ్డి తన ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం ప్రారంభించారు. తమ ఇంటి దేవుడు శ్రీ వెంకటేశ్వరుడికి కుటుంబ సభ్యులతో సంయుక్తంగా చిలుకూరులో పూజలు నిర్వహించిన తర్వాత ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. 45 రోజుల పాటు ఆయన చేవెళ్ళ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో అన్ని మండలాలు, గ్రామాల్లో విస్తృతంగా పర్యటన చేయనున్నారు. ఈ ప్రచారంలో ఎంపీ రంజిత్ రెడ్డితో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఇంఛార్జీలు, ఆయన కుటుంబీకులు సైతం పాల్గొననున్నారు. చిలుకూరి బాలాజీ పూజా కార్యక్రమంలో సతీమణి, టీటీడీ బోర్డు సభ్యురాలు గడ్డం సీతా రంజిత్ రెడ్డి, కుమార్తె అల్లుడు పూజా ఆకాంక్ష రెడ్డి, టీ రాజేశ్ రెడ్డి, కుమారుడు రాజ్ ఆర్యన్ రెడ్డి. హిమాయత్ నగర్ మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్. హిమాయత్ నగర్ సీనియర్ నాయకులు షాబాద్ దాస్. బైకల్ కుమార్ యాదవ్. నవీన్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు. గ్రామ అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్. తదితర కుటుంబ సభ్యులు పాల్గొననున్నారు. కాగా, ఆయన వేరే ఏ నాయకుడిలాగా హైదరాబాద్ నగరానికే పరిమితం కాకుండా తన నియోజకవర్గమైన చేవెళ్ళలోని మొయినాబాద్ మండలం యెన్కెపల్లి గ్రామంలో స్థిర నివాసం ఏర్పరచుకొని ఉంటున్న విషయం తెలిసిందే.

# అంబేద్కర్ పోరాటాన్ని కొనసాగిద్దాం

– బిఆర్ఎస్ నాయకులు శేరి బ్రదర్స్



**చేవెళ్ల ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి):** ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర కరపత్రాన్ని ముడిమ్యాల మాజీ ఉపసర్పంచ్ శేరి శ్రీనివాస్, శేరి దర్శన్ లు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు అంబేద్కర్ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన త్యాగం వెలకట్టలేనిది అన్నారు. ప్రస్తుత సమాజం లో మనం ఉన్నామంటే కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేష్, రంగారెడ్డి జిల్లా కోశాధికారి యంజాల వినోద్, చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కావలి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మాదిగల ద్రోహి

– ఒక్క పార్లమెంట్ స్థానం ఇవ్వని కాంగ్రెస్ పార్టీనీ ఓడిస్తాం

– ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ హెచ్చరిక



**మొయినాబాద్, ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ మాదిగల ద్రోహి అని, మాదిగలకు ఒక్క పార్లమెంట్ స్థానం కూడా ఇవ్వని కాంగ్రెస్ పార్టీనీ ఓడిస్తామని ఎంఎస్పి రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసారం శంకర్ రావు మాదిగ, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ హెచ్చరించారు. తెలంగాణలో 70 లక్షలకు పైగా జనాభా ఉన్న మాదిగలకు ఒక్క పార్లమెంట్ స్థానం కూడ యివ్వాని కాంగ్రెస్ పార్టీనీ ఓడిస్తామని అన్నారు. పార్లమెంటు సీట్లలో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపిస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను మొయినాబాద్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మొయినాబాద్ మండల కన్వీనర్ కొండిగారి మహేందర్ మాదిగ ఆధ్వర్యంలో దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న శంకర్ రావు మాదిగ, కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ పార్లమెంట్ సీట్లలో తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలకు మూడు సీట్లు ఉంటే, రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ద్రోహం చేసిందని మండిపడ్డారు. దళితుల్లో 20 శాతం ఉన్న మాలలకు రెండు సీట్లు కేటాయించి, ఊరుకొక్కరు లేని బైండ్ల కులానికి ఒక సీటు ఇచ్చిన రేవంత్ రెడ్డి, దళితుల్లో 75 శాతం ఉన్న మాదిగలకు ఒక్క సీటు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ లో మల్లు కుటుంబానికి, గడ్డం వివేక్ కుటుంబానికి ఉన్న విలువ మాదిగ జాతికి లేదని, అందుకు కేటాయించిన స్థానాలే సాక్ష్యమని అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానానికి స్థానికేతరుడై ఉన్నా, స్వయంగా డిప్యూటీ సీఎం సోదరుడైనా, తాను కేబినెట్ హోదాతో ఢిల్లీలో తెలంగాణ ప్రత్యేక ప్రతినిధిగా నియమించబడి ఉన్నా కూడా మల్లు రవి గారికే అట్టి స్థానాన్ని కేటాయించడం, అదే విధంగా పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో రెండు నియోజకవర్గాల నుండి ఒకే కుటుంబం నుంచి గడ్డం వివేక్, గడ్డం వినోద్ లు చెన్నూరు, బెల్లంపల్లి నుంచి ఎమ్మెల్యేలుగా ఉన్నా, మళ్ళీ ఆ పార్లమెంట్ స్థానాన్ని వారి కుటుంబానికే ఇప్పించుకోవడం, వరంగల్ లో మాదిగలను రాజకీయంగా అడుగడుగునా అనిచివేసిన రాజకీయ అవకాశవాధి, ఊరికి ఒక్కరు లేని బైండ్ల కులానికి చెందిన శ్రీహరి గారికి ఇవ్వడం చూస్తుంటే అది అర్థం అవుతుందని గుర్తుచేశారు. తెలంగాణ లో నాలుగు శాతం జనాభా కలిగిన తమ రెడ్డి కులానికి ఆరు సీట్లను కేటాయించుకున్న రేవంత్ రెడ్డి, 12 శాతం జనాభా గల మాదిగలకు స్థానమే లేకుండా చేయడం, 50 శాతం జనాభా కలిగిన బీసీలకు 2 స్థానాలే కేటాయించి ద్రోహం చేశాడని, కాంగ్రెస్ ముమ్మాటికీ ప్రజా ప్రభుత్వం కాదు, రెడ్ల, మాలల ప్రభుత్వమేనని అన్నారు. మాదిగలకు ద్రోహం చేసిన పార్టీలన్నీ కాలగర్భంలో కలిసిపోయాయని ఇదే ధోరణిని అవలంబిస్తే కాంగ్రెస్ పార్టీకి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ తమ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని రెండు పార్లమెంట్ స్థానాలను మాదిగలకే కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఎం పి స్థానాల్లో మాదిగలకు ఒక్క సీటు కూడా కేటాయించని కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి గారి వైఖరికి నిరసనగా పది రోజుల పాటు నిరసన కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బాత్యల శివ శంకర్ మాదిగ, రంగారెడ్డి జిల్లా ఎం ఎస్ ఎఫ్ అధ్యక్షులు నాని భాను ప్రసాద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కో కన్వీనర్ రాజు, బండ్లగూడెం శ్రీనివాస్ మాదిగ, ఊరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ, కాడిగల్ల హరీష్ మాదిగ, చేవెళ్ల మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# మాల్‌లో పశువుల సంత వేలం



**యాచారం ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని మాల్ లో బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆధ్వర్యంలో పశువుల సంత వేలం పాట నిర్వహించారు. వేలంపాటలో వివిధ గ్రామాలకు చెందిన పలువురు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. సంత వేలం పాటను నార్కట్ పల్లికి చెందిన ముత్యాల ఆంజనేయులు రూ. 75,53,000 లకు దక్కించుకున్నారు. అదే క్రమంలో మాల్ తై బజార్ ను వేలం వేయగా మాల్ గ్రామానికి చెందిన గుడుగుంట్ల కృష్ణ రూ. 1,16,700లకు దక్కించుకున్నారు. వేలంపాటలో మాల్ పంచాయతీ కార్యదర్శి రాజు, పంచాయతీ సిబ్బంది, డిపాజిట్ దారులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సిఎల్ శ్రీనివాస్ యాదవ్



(ప్రజా జ్యోతి ఏప్రిల్ 10/తలకొండపల్లి ) మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన గాండ్ల మల్లేష్,సుజాత దంపతుల మనుమరాలు గాండ్ల తన్విక జన్మదిన వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ హాజరై చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాండ్ల మల్లేష్,సందీప్,శిరీష, విజయ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# దళిత నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను ఎంపీగా గెలిపించాలి

## తలకొండపల్లి మాజీ సర్పంచ్ జోతయ్య



(ప్రజా జ్యోతి ( ఏప్రిల్ 10) : తలకొండపల్లి )తెలంగాణ రాష్ట్ర దళిత నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానానికి ఎంపీగా గెలిపించాలని రంగారెడ్డి జిల్లా దళిత నాయకులు, తలకొండపల్లి మాజీ సర్పంచ్ పెరుమళ్ళ జ్యోతయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో దళిత సంఘాల నాయకులతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోతయ్య మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకుల పాఠశాలలకు వన్నెతెచ్చాడని, ఎంతోమంది ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ పిల్లల భవిష్యత్తును తీర్చి దిద్దినట్లు ఆయన అన్నారు. గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు బోధనను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉండే విధంగా ప్రతి ఒక్కరిని గురుకుల పాఠశాలలో చేర్పించే విధంగా ఆయా పాఠశాలలకే పేరు తెచ్చినట్లు ఆయన అన్నాడు. ఎంతోమంది విద్యార్థులను డాక్టర్లు, ఇంజనీర్లుగా తీర్చిదిద్దిన ఘనత ప్రవీణ్ కు దక్కిందన్నారు. ఎంతోమంది దళిత మైనార్టీ పిల్లలు విదేశాల్లో చదువుకునేందుకు ప్రభుత్వం ప్రోత్సహించే విధంగా గురుకుల పాఠశాలలు మార్చాడని, ఇలాంటి నాయకున్ని రాజకీయాల్లో గెలిపించుకొని తమ పేద ప్రజలకు అండగా ఉండేందుకు కాపాడుకోవాలని ఆయన అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని అన్ని గ్రామాల పేద ప్రజలు స్వచ్ఛందంగా, పార్టీలకతీతంగా ఏకమై పార్లమెంట్ సభ్యునిగా ప్రవీణ్ కుమార్ ను గెలిపించేందుకు కృషి చేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ పూలే రంగారెడ్డి జిల్లా కమిటీ అధ్యక్షులు దరువుల శంకర్, జిల్లా దళిత నాయకులు సొల్లు సుధాకర్, పోతుగంటి మల్లేష్, తుమ్మలకుంట మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, బీసీ నాయకులు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయం



జగదేవపూర్,ఏప్రిల్10(ప్రజాజ్యోతి): మెదక్ బిఆర్ఎస్ ఎంపీ వెంకట్రామిరెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అని జగదేవపూర్ మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు రాచర్ల నరేష్ గుప్తా పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా ఉద్యమాల జిల్లా అని, మాజీ సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి పనులే టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపుకు శ్రీరామరక్ష అన్నారు. ఎంపీగా వెంకట్రామిరెడ్డిని గెలిపించుకుంటే పార్లమెంటులో ప్రజా సమస్యలపై తెలంగాణ అభివృద్ధి కోసం గళం ఇప్పుతారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రతి కార్యకర్త సైనికులుగా పని చేయాలని సూచించారు. కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిపై, ప్రస్తుత పరిస్థితులపై ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు.

# రామకోటి రామరాజు గోటి తలంబ్రాల కార్యక్రమం అద్భుతం

## - గజ్వేల్ సిఐ సైదా



రాయపోల్ ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి): శ్రీరామకోటి భక్త సమాజం నిర్వహిస్తున్న గోటి తలంబ్రాల కార్యక్రమంలో ప్రతి ఒక్కరికి భాగ స్వాములను చేస్తూ బుధవారం నాడు గజ్వేల్ సిఐ సైదా గారు కూడా పాల్గొన్నారు. సంస్థ అధ్యక్షుడు రామకోటి రామరాజు గారు గోటి తలంబ్రాలు గురించి వివరించారు. అనంతరం సిఐ సైదా చేతుల మీదుగా పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులకు గోటి తలంబ్రాలు అందజేశారు. భద్రాచల సీతారాముల కళ్యాణంలో పాలు పంచుకునే అవకాశం ఈ గోటి తలంబ్రాల వల్ల మాకు రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శంకర్, ఎస్ఐ యాదగిరి, ఏఎస్ఐ పండరీ మరియు గోపాల్ గౌడ్, హెచ్ సి జగన్ మోహన్ రెడ్డి, అమరేందర్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ విజయభేరి విజయవంతం చేయాలి



తొగుట ఏప్రిల్ 10( ప్రజా జ్యోతి ): 13న దౌల్తాబాద్ లో జరిగే బిఆర్ఎస్ యువభేరి విజయవంతం చేయాలని రాష్ట్ర యువజన నాయకులు తీపిరెడ్డి మహేష్ రెడ్డి అన్నారు.తొగుట మండల కేంద్రంలో బిఆర్ఎస్ యువ నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ ఎంపీ ఎన్నికల్లో మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈనెల 13న జరిగే యువగర్జన సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. నాలుగు నెలల కాంగ్రెస్ పరిపాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాలు అన్యాయానికి గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను,మహిళలను, యువకులను అనేక విధాలుగా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించి వారికి బుద్ధి చెప్పాలన్నారు.ఋక్రమంలో బిఆర్ఎస్ యూత్, బిఆర్ఎస్వి అధ్యక్షులు అరుణ్ కుమార్, నంట పరమేశ్వర్ రెడ్డి, నాయకులు బండారు రమేష్ గౌడ్, అనిల్ కుమార్, సురేష్ గౌడ్, స్వామి, రాజశేఖర్, బోయిని బాలరాజు, నేవూరి కరుణాకర్ రెడ్డి,మహేష్,బాలరాజు,స్వామి పాల్గొన్నారు.

# ముస్లిం సోదర సోదరిమణులకు రంజాన్ శుభాకాంక్షలు

## - ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్



రాయపోల్ ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి ): ఈద్-ఉల్-ఫితర్ (పవిత్ర రంజాన్) పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ గొప్ప మాసంలో కఠోర ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద గొప్ప పండుగల్లో రంజాన్ ఒకటి అని కొనియాడారు. చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని అన్నారు. ఈ పవిత్ర మాసం దీక్షలు , ప్రేమ, దయ సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని పేర్కొన్నారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని అన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అల్లా దయతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ రంజాన్ పండుగ మానవాళికి ఇచ్చే సందేశమని పేర్కొన్నారు. కుల మతాలకతీతంగా ఒకరి పండుగలను మరొకరు సోదర భావంతో కలిసిమెలిసి జరుపుకునే సంస్కృతి మన తెలంగాణ వారిదన్నారు. ముస్లిం సోదరులు చేసే ప్రార్థనలు సఫలం కావాలని, అల్లా దీవెనలతో రాష్ట్ర ప్రజలకు సకల శుభాలు కలగాలని వారు ఆకాంక్షించారు. మరో సారి ముస్లిం సోదర సోదరిమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నేడే బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

## - హాజరుకానున్న మాజీ మంత్రి హరీష్‌రావు



ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక : బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను కంటికి రెప్పలా చూసుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కరువు తాండవిస్తుందని, 6 గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ అన్నారు. ఉమ్మడి కొండపాక మండల విలేకరుల సంఘం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గురువారం దుద్దెడ వైష్ణవి గార్డెన్లో వెయ్యి మంది కార్యకర్తలతో భారీ ఎత్తున సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ సభకు గులాబీ సైనికులు భారీగా కదలి రావాలని అన్నారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ మెదక్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం కోసం మాజీ భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి పరుపాటి వెంకటరామిరెడ్డి, డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మాజీ ఎఫ్ డి సి ఛైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, సిద్దిపేట మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ, జడ్పిటిసి వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు వస్తున్నారని అన్నారు.

# ప్రధానిగా మోడీ హైట్రిక్ విజయ సాధించడం ఖాయం



**తొగుట ఏప్రిల్ 10( ప్రజా జ్యోతి ):** తొగుట మండలంలో చిక్కుడు చంద్రం ముదిరాజ్ అధ్యక్షతన బిజెపి బూతు అధ్యక్షుల సమావేశం చిక్కుడు చంద్ర మాట్లాడుతూ మెదక్ పార్లమెంటు పై కాషాయ జెండా ఎగర వేయడమే లక్ష్యంగా పని చేయాలని సూచన చేయడం జరిగింది.ప్రధాని గా మోడీ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయం అని మెదక్ లో ప్రతిపక్ష పార్టీల అడ్రస్ గల్లంతు అవడం ఖాయం అని బీజేపీ తొగుట మండల అధ్యక్షుడు చిక్కుడు చంద్రం ముదిరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రావు పెట్ ఎంపీటీసీ కంకణాల నర్సింలు బీజేపీ మండల ఉపాధ్యక్షులు నంట స్వామి రెడ్డి ఐ చంద్రశేఖర్ గౌడ్ నరసింహ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి బూత్ అధ్యక్షులు కార్యకర్తలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణపై వివిధ

# రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన



**హుస్నాబాద్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులకు ఎన్నికల నిర్వహణ పైన అవగాహన కల్పించడంలో భాగంగా ప్రతి బుధవారము హుస్నాబాద్ డివిజన్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రామ్మూర్తి అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గత వారంలో జరిగిన పిడబ్ల్యుడి ఓటర్స్, సీనియర్ సిటిజన్ ఓటర్స్, ఎన్నికల పోలింగ్ అధికారులకు పోస్టల్ బ్యాలెట్ నిర్వహిసుకొనుటకు కావలసిన ఫామ్స్ పైన అవగాహన కల్పించడం జరిగినదని వారికి అట్టి ఫామ్ లు జత చేసి లిస్టు ను రాజకీయ పార్టీల నాయకులకు ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. ఇంటింటి ఓటర్స్ సంబంధించిన దాని పైన అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేడం లింగమూర్తి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిట్టి గోపాల్ రెడ్డి, బిజెపి పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాస్, బీఎస్పీ నాయకులు వేల్పుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

**జగదేవపూర్, ఏప్రిల్10(ప్రజాజ్యోతి):** మండలంలోని ఎరువుల దుకాణాలను వ్యవసాయ అధికారి కె. శివ ప్రసాద్ ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కొరకు ప్రభుత్వం ఎరువుల దుకాణాలకు అనుమతులు ఇవ్వడం జరిగిందని, దుకాణదారులు ప్రభుత్వం ఆమోదించిన మందులు మాత్రమే విక్రయించాలని అన్నారు. జిల్లాలోని ప్రతి డీలరు ఎరువుల, పురుగుమందుల మరియు విత్తన చట్టాల నిబంధనల ప్రకారం తమతమ దుకాణాలను నడుపుకోవాలని లేనిపక్షంలో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు. గ్రామాలలో ని డీలర్ల సైతం తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు మరియు ధరల పట్టిక సరిగా నిర్వహించాలని తెలిపారు. మండలంలోని వీరభద్ర ఫర్టిలైజర్స్ మునిగడప, శ్రీ ఆంజనేయ ఫెర్టిలైజర్స్ వట్టిపల్లి, శ్రీ రామాంజనేయ ఫర్టిలైజర్స్, డీసీఎంఎస్ మరియు హకా సర్వీస్ సెంటర్ జగదేవ్పూర్ దుకాణాలను తనిఖీ చేశారు. డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు మరియు ఎరువులు అందజేయాలని సూచించారు. ఆయిల్ పామ్ తోటలకు నీటి యాజమాన్యం తప్పనిసరిగా చేపట్టాలని తెలియజేశారు ఆయిల్ పామ్ తోటలను నీటి ఎద్దటి గురి కాకుండా ఒక్కొక్క మొక్కకు 300 -350 లీటర్ల నీటిని అందించాలని తెలిపారు. రైతులు సాగుచేసిన వ్యవసాయ క్షేత్రాల్లో పంటలకు అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు సంబంధిత వ్యవసాయ క్షేత్రస్థాయి అధికారులకు సమాచారం అందించి వారు సూచన మేరకు పురుగుమందులను



పిచికారి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొంతమంది డీలర్లు ప్రభుత్వం ఆమోదించని ఎరువులు మరియు విత్తనాలను అమ్మినట్లయితే స్థానిక మండల స్థాయి వ్యవసాయ శాఖ అధికారికి సమాచారం అందించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఏసంగి వరి పైరు కోసిన తర్వాత తప్పనిసరిగా పంట మార్పిడి చేయాలని అన్నారు. చేయకపోతే పంట దిగుబడి తగ్గిపోయే ప్రమాదం ఉందని అన్నారు. ప్రభుత్వం సబ్సిడీ ధరలకు జీలుగ జనుము విత్తనాలను అందించడం జరుగుతుంది కావున వర్షాకాలంలో వరి నాట్లు వేసే రైతులు ఆ పొలాల్లో బాగు చేసుకున్నట్లయితే పంట మార్పిడితో పాటు ఎరువు గాను ఉపయోగపడుతుందని ఆయన తెలిపరు.కార్యక్రమంలో ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి వసంతరావు పాల్గొన్నారు.

# బండి సంజయ్ ఐదేళ్లలో నయాపైసా తేలేదు

- నేను ఎంపీగా ఉన్న ఐదేళ్లలో జాతీయ రహదారులు, రైల్వేలైన్
- ప్రజల మనోభావాలతో ఓట్ల రాజకీయం
- బండి సంజయ్‌కు అభివృద్ధి చేయడం చేతకాదు
- గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రజలను మభ్యపెట్టింది
- క్వింటాలుకు 500 భోనస్ ఎప్పుడిస్తారు - రెండు లక్షల రుణమాఫీ ఏమైంది
- రైతు భరోసా, 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది
- ఎల్లమ్మ చెరువు కట్టపై మార్నింగ్ వాక్, ఇంటింటా ప్రచారం
- ఎంపీగా గెలిపిస్తే హుస్నాబాద్‌కు నవోదయ పాఠశాల తెస్తా
- కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్





**హుస్నాబాద్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను కాంగ్రెస్ బుట్టదాఖలు చేసిందని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్టపై మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ తోకలిసి మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు. అనంతరం హమాలీ కార్మికులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలకు 9 మాత్రమే నవోదయ పాఠశాలలు ఉన్నాయని ఐదేళ్లలో బండి సంజయ్ ఒక్క నవోదయ పాఠశాల తీసుకురాలేక పోయారని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపిస్తే హుస్నాబాద్ కు నవోదయ పాఠశాల తీసుకొస్తానని హామీ ఇచ్చారు. కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఐదు రూపాయలు కూడా తీసుకురాలేదని అన్నారు. ఉపాధిహామీ, అంగన్ వాడి, ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాలకు బండి సంజయ్ నిధులు తెచ్చానని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు. బండి సంజయ్ కి ప్రజల మనోభావాలతో ఓట్ల రాజకీయడం చేయడమే తప్ప అభివృద్ధి చేయడం చేతకాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో నోటికి వచ్చిన గ్యారెంటీలను ప్రకటించిందని ఇప్పుడు అమలు చేసేందుకు మాత్రం ఎందుకు వెనుకడుగు వేస్తుందని అన్నారు. రైతులకు ఎకరాకు 15వేలు, మహిళలకు 2500, రైతు కూలీలకు12వేలు, 500 కు సిలిండర్, ఆసరా పెన్షన్4వేలు, రైతు రుణమాఫీ 2లక్షలు ఏమైందని ప్రశ్నించారు. యాసంగి పంటకు క్వింటాలుకు 500 ల భోనస్ పై ప్రభుత్వం స్పందించాలని రైతులకు ఇచ్చిన మాట ప్రకారం భోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు ఇచ్చుడే కానీ ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని ప్రజల్లో 4 నెలల్లోనే ప్రభుత్వం పై వ్యతిరేకత మొదలయిందని పేర్కొన్నారు. 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఏ శాఖల్లో ఎన్ని ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయో ప్రకటన చేయడం లేదన్నారు. సాగునీళ్లు లేక పంటలు ఎండిపోతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని గత పదేళ్ళలో ఎన్నడూ చూడని కరువును ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 4 నెలల్లోనే చూస్తున్నరని పేర్కొన్నారు. ఎండిన పంటలకు ఎకరాకు 25వేల నష్ట పరిహారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్వర్ పాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు గోవిందు రవి, బొల్లి శ్రీనివాస్, సుప్రజ, గుల్ల రాజు, రవిందర్ రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, మాజీ వైస్ చైర్మన్ సుధాకర్, మాజీ కౌన్సిలర్ సారయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ తిరుపతి రెడ్డి, అక్కన్నపేట ఎంపీపీ లక్ష్మీబీలునాయక్, పార్టీ నాయకులు చిట్టి గోపాల్ రెడ్డి, విజయభాస్కర్, అరుణ్ కుమార్, మహిళ అధ్యక్షురాలు బండి పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రవల్లి గ్రామంలో ఇఫ్తార్ విందు వేడుకలు



**మర్కూక్ ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి )** రంజాన్ పర్వదినం పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో బుధవారం ఎర్రవల్లి తాజా మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి, రెడ్డి సంఘం అధ్యక్షులు ఆర్ నరేష్ రెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు వెంకటరెడ్డి, ప్రియా మిల్క్ డైరీ మేనేజర్ రామ్మోహన్ రెడ్డి, నాయకులు శ్రీశైలం, నవీన్ రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ వేడుకల్లో ఎర్రవల్లి ఇటిక్యాల ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ముస్లీమ్ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.. భిన్నత్వంలో ఏకత్వం భారత దేశ ఔన్నత్యమని వారు పేర్కొన్నారు.. అందరూ కలిసి మెలిసి ఉన్నప్పుడే శాంతి, సౌభ్రాతృత్వాలు సిద్ధిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు ఇబ్రహీం, అజీజ్, అన్వర్, అలీ భాయ్, తాజా మాజీ ఉపసర్పంచ్ కనకయ్య, నాయకులు నవీన్, బాబు, స్వామి, శ్రీధర్, పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై జీవితం మీద విరక్తి చెంది వ్యక్తి మృతి

**రాయపోల్ ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** మద్యానికి బానిసై జీవితం మీద విరక్తి చెంది వ్యక్తి మృతి చెందిన సంఘటన రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని రాంసాగర్ గ్రామానికి చెందిన కిచ్చుగారి మల్లేశం (40) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. ఐదు సంవత్సరాల క్రితం మల్లేశం భార్య కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకుని మృతి చెందింది. వీరికి ఇద్దరు కుమారులు నర్సింలు, గణేష్ ఉండగా హైదరాబాదులో ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. భార్య చనిపోయిన నాటినుంచి మల్లేశంకు మద్యం సేవించడం అలవాటయింది. కుటుంబ సభ్యులు మద్యం సేవించడం ఆపేయాలని వారు హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం పెద్ద కుమారుడు కిచ్చుగారి నర్సింలు మేడ్చల్ నుండి సొంత గ్రామం రాంసాగర్ వచ్చారు. తండ్రి కొడుకులు రాత్రి 10:00 సమయం వరకు మాట్లాడుకొని కొడుకు నర్సింలు పెదనాన్న ఇంటిదగ్గర పడుకోవడానికి వెళ్ళాడు. ఉదయం నిద్రలేచి ఇంటికి వచ్చిచూసేసరికి వారి తండ్రి మల్లేశం ఇంటి తలుపులు తెరవలేదు. ఎన్నిసార్లు పిలిచినప్పటికీ తెరవకపోయేసరికి అనుమానంతో కిటికీ పగలగొట్టి లోపలికి వెళ్లి చూసేసరికి మల్లేశం ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఇట్టి విషయాన్ని పోలీసులకు సమాచారం అందించడంతో మృతి దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మద్యానికి బానిసై ఉ



రివేసుకొని మల్లేశం మృతి చెందాడని మృతుడి కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోలు ఎస్సై రఘుపతి తెలిపారు.

## రేషన్ బియ్యాన్ని అక్రమంగా

# తరలిస్తున్న వ్యక్తులను అరెస్టు చేసిన పోలీసులు




**రాయపోల్ ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** నిరుపేద ప్రజలు కడుపునిండా మూడు పూటలా అన్నం తినాలని సదుద్దేశంతో ప్రభుత్వం ఉచితంగా రేషన్ బియ్యం పంపిణీ చేస్తే కొంతమంది అక్రమార్కులు వ్యాపారం చేస్తున్నారని రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి అన్నారు. మంగళవారం రాత్రి అంకిరెడ్డిపల్లి, వడ్డేపల్లి గ్రామాలలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో వాహనాల తనిఖీలలో భాగంగా వాహనాలు తనిఖీ చేపడుతుండగా 1)పుట్టగూడెం గ్రామం, రాజాపేట మండలం, యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన మదావత్ నామ్ తన అశోక్ లేలాండ్ %ూూ 07 ఖూ% 2656 వాహనంలో 38 క్వింటాళ్ల రేషన్ బియ్యం. 2) గ్రామము పుట్టగూడెం, మండలం రాజాపేట్ యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన మానవత్ నితిన్. 3) భూక్య రమేష్ నెంబర్ లేని టాటా ఏసీ వాహనంలో 28 క్వింటాళ్ల రేషన్ బియ్యం. 4) తుర్కపల్లి గ్రామం తుర్కపల్లి మండలం యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన నూనెవత్ బిచ్చు %ూ 08 ఖ+% 6589 టాటా ఏసీ వాహనంలో 14 క్వింటల్లా రేషన్ బియ్యం లభించాయి. పై నలుగురు వ్యక్తులు మూడు వాహనాలలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా రాయపోల్ మండలంలోని వివిధ గ్రామాలలో తక్కువ రేటుకు ప్రభుత్వ రేషన్ బియ్యం కొనుగోలు చేసి ఎక్కువ రేటుకు అమ్ముదామని అక్రమంగా వాహనాలలో తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు రాయపోల్ పోలీసులు కలిసి అంకిరెడ్డిపల్లి గ్రామ శివారులో రెండు వాహనాలను, వడ్డేపల్లి గ్రామ శివారులో ఒక వాహనాన్ని చాకచక్యంగా పట్టుకున్నారు. మొత్తం ఈ మూడు వాహనాలలో 80 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమ రవాణా చేసే వాటిని కట్టుకోవడం జరిగిందన్నారు. సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ఏఎస్ కృష్ణంరాజు పోలీస్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, టాస్క్ ఫోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు

– రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** ముస్లిం సోదరులకు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను రాష్ట్రంలోని ముస్లింలందరూ ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలను అందుకోవాలని ఆకాంక్షించారు. నెల రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లింలు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని సేవలకు మించి మానవ సేవ అత్యున్నతమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకిక వాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని, ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని అన్నారు.

# సమన్వయంతో పనిచేస్తాం

– బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించుకుంటాం




**దౌల్తాబాద్ /రాయపోల్ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి** దౌల్తాబాద్ బిఆర్ఎస్ పార్టీలో అందర్నీ కలుపుకొని పోయి సమన్వయంతో పని చేస్తూ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాజీ కలెక్టర్ ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని దౌల్తాబాద్ మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బండారు దేవేందర్ మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు సరుగారి యాదవ రెడ్డి. తాజా మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పూజిత వెంకటరెడ్డి. ముబ్బరాస్పూర్ ఎంపీటీసీ బొట్క తిరుపతిలు అన్నారు. బుధవారం వారు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ .. దౌల్తాబాద్ బిఆర్ఎస్ పార్టీలో ఎలాంటి అసంతృప్తి లేదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల ప్రకారం నడుచుకుంటూ మండలంలోని ఆయా గ్రామాల నాయకుల కార్యకర్తల సమన్వయంతో పని చేస్తూ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి విజయానికి కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. ఉద్యమాలకు అడ్డగా మారిన దౌల్తాబాద్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజల మధ్యన ఉంటూ వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేసిందన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంటింటికి తీసుకెళ్లి పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు ప్రజలకు చేసింది ఏమీ లేదని వారు విమర్శించారు. కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో కుట్రలు కుతంత్రాలు పందుతుందని ప్రజలు ఆ పార్టీకి ఓడుతూ తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్లో ప్రశ్నించే గొంతు మాజీ కలెక్టర్ వెంకట్రాంరెడ్డి అభ్యర్థిగా ఉండడంతో గెలిపించుకుంటే తెలంగాణ ప్రాంత సమస్యలను పార్లమెంటులో ప్రశ్నించే గొంతు గా ఉంటుందన్నారు. మండల బి ఆర్ ఎస్ పార్టీ తాత్కాలిక అధ్యక్షులుగా ఎమ్మెల్యే ప్రకటించాడని. ఆయన సూచించిన మేరకు మండల నాయకులు నడుచుకోవాలని వారు పేర్కొన్నారు. సీనియర్ నాయకుల మందరం ముందుకు సాగూతూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని వారు పేర్కొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

– ముస్లిం సోదరులతో ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

**రాయపోల్ ఏప్రిల్10 (ప్రజాజ్యోతి):** రంజాన్ పవిత్ర మాసం లో ఇఫ్తార్ విందులు హిందూ, ముస్లింల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాత్రి రాయ–పోల్ మండలంలోని సయ్యద్ నగర్ లో ముస్లిం సోదరులకు ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ 30 రోజులపాటు ముస్లిం లు కఠినమైన ఉపవాస దీక్ష చేపడతారని, ఉపవాస దీక్ష ముగిసే సమయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసామన్నారు. రాబోయే రంజాన్ పండగని ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాయపోల్ మండల అధ్యక్షుడు తప్పెట సుధాకర్ దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సుంచనకోట కృష్ణ గౌడ్ రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తుగారి కిష్టారెడ్డి సత్తు గారి తిరుపతిరెడ్డి రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు సాజిద్ యువజన నాయకులు కొంగరి దయాకర్ దుర్గాప్రసాద్ మహేష్ పుర నర్సింలు రాయపూర్ గ్రామ అధ్యక్షులు విజ్ఞాన్ తుప్పత్తి ప్రవీణ్ తుడుం ప్రశాంత్ బాసం నరసింహారెడ్డి దేశమంతా రెడ్డి రాయపోల్ మాజీ సర్పంచ్ కమ్మరి శ్రీనివాస్ చారి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలి

– సిద్దిపేట మూడో వార్డు కౌన్సిలర్ వంగ రేణుక తిరుమల్ రెడ్డి

– మూడో వార్డులో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ



**సిద్దిపేట,అర్బన్ ప్రజాజ్యోతి :** అల్లా దయతో రంజాన్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని సిద్దిపేట మూడో వార్డు కౌన్సిలర్ వంగ రేణుక తిరుమల్ రెడ్డి ఆకాంక్షించారు. రంజన్ పండుగను పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని మూడో వార్డులో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా (కానుక) లను కౌన్సిలర్ వంగ రేణుక తిరుమల్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అల్లా దయతో అందరం కలిసిమెలిసి ఉండాలన్నారు. ముస్లింల అభ్యున్నతికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు దబ్బెట శ్రీనివాస్, పొట్లచెర్వు ఆంజనేయులు, నిమ్మ మహేందర్ రెడ్డి, ఇరేణి మల్లేశం, నరేశ్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ పునరుద్ధీకరణపై తుదిమెరుపు

– చక్కెర కర్మాగారం పున:ప్రారంభించాలని ప్రభుత్వానికి కమిటీ లేఖ

– 2014-15 సంవత్సరంలో లే ఆఫ్ ప్రకటించిన బిఆర్ఎస్ ప్రభుత్వం

– బోధన్ మెదక్ - మెట్‌పల్లి యూనిట్‌లలో 407 కోట్ల నష్టం

– ఓటిఎస్ పద్ధతి ద్వారా 51% రాయితీతో అప్పులను చెల్లిస్తామని కమిటీ స్పష్టీకరణ

– మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

– నిజాం షుగర్స్ పునప్రారంభంపై హర్షం వ్యక్తం చేస్తున్న రైతాంగం

– చెరుకు రైతన్న జీవితాల్లో నూతన వెలుగులు

– ఎమ్మెల్యే డా మైనంపల్లి రోహిత్ పై ఆనందం వ్యక్తం చేస్తున్న రైతన్నలు



**మెదక్ ప్రజాజ్యోతి :** నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ పునరుద్దీకరణపై తుదిఅడుగులు ప్రారంభం అయ్యాయని, చక్కెర కర్మాగారాన్ని తిరిగి ప్రారంభించాలని ప్రభుత్వానికి నిజాం షుగర్స్ పునరుద్ధీకరణ కమిటీ లేఖ ద్వారా స్పష్టం చేసిందని నిజాం షుగర్స్ పునరుద్ధీకరణ కమిటీ మెంబర్, నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ పేర్కొన్నారు. 2002-2003 నుండి 2014-2015 వరకు మొత్తంగా 13 సీజన్స్ నడిపించిందని, బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2014 లో లే ఆఫ్ ప్రకటించి చెరుకు రైతులను కడుపుకొట్టిన ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీదని ఆయన మండిపడ్డారు. లే ఆఫ్ ప్రకటించిన నాటి నుండి నిజాం షుగర్స్ పై స్పష్టత ప్రకటించకుండా ప్రవేటీకరణ చేసి, నిజాం షుగర్స్ ఆస్తులను అమ్ముకునేందుకు ఆనాటి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పాటుపడ్డారని ఆయన ఆరోపించారు. మొత్తంగా మూడు యూనిట్ లు బోధన్, మెదక్, మెట్ పల్లి యూనిట్ లతో కలుపుకోని సుమారుగా 407 కోట్ల రూపాయల అప్పులను ఆనాటి ప్రభుత్వం మిగిల్చిందని ఆయన అన్నారు. అనంతరం 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో నిజాం షుగర్స్ కర్మాగారాలపై స్పష్టత తీసుకువస్తామని చెప్పిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని, అందుకే ముఖ్యమంత్రి స్వయంగా నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ పునరుద్ధీకరణ కమిటీని వేయడమే కాకుండా కమిటీ ఏ నిర్ణయం తెలుపుతదో ఆ నిర్ణయం ప్రకారం నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభిస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకుంటున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని ఆయన అన్నారు. మూడు చక్కెర కర్మాగారాలపై ఉన్న అప్పులను ఓటిఎస్ పద్ధతి ద్వారా 51శాతం రాయితీతో నెలల వారీగా చెల్లిస్తామని ప్రభుత్వానికి సూచించినట్లు కమిటీలో పేర్కొన్నామని తెలిపారు.

**నిజాం షుగర్స్ మెదక్ ప్రాంతానికి వరం..**

నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ మెదక్ నియోజక వర్గ ప్రాంతానికి, ఇక్కడి రైతులకు ఒక వరం అని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ న్నారు. ఇక్కడి రైతాంగం సుమారుగా 11 వేల ఎకరాల్లో చెరుకును పండించి ఇదే మంబోజిపల్లి ఫ్యాక్టరీలో సుమారుగా 11 వేల ఎకరాల చెరుకు క్రష్షింగ్ జరిగేదని ఆయన అన్నారు. త్వరలోనే నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ పునరుద్ధీకరణపై ప్రభుత్వం కీలకమైన నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. దీంతో ఇక్కడి రైతాంగానికి తీపికబురు అని ఆయన పేర్కొన్నారు.

**నిజాం షుగర్స్ పునప్రారంభంపై రైతాంగం హర్షం**

పదేండ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం నమ్మించి రైతన్నలను దగా చేసిందని మెదక్ నియోజక వర్గ చెరుకు రైతన్నలు వాపోయారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో చెరుకు పంటను పండించి అప్పుల పాలయ్యామని, తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితినే రైతన్నలకు మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేసిన రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంప్లలి రోహిత్ వంద రోజుల్లో ప్రభుత్వం చర్చించడమే కాకుండా కమిటీని ఏర్పాటు చేసేందుకు చేసిన కృషి అనిర్వచనం అని అన్నారు. తిరిగి నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తే చెరుకు రైతన్నలకు నూతన జీవితాలను ప్రసాదించినట్లు అవుతుందని మెదక్ నియోజ వర్గ రైతాంగం డా. మైనంపల్లి రోహిత్ ను కోరుతున్నారు.

# ముత్రాజ్‌పల్లి జాతర ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

– గ్రామదేవతలకు ఘనంగా బోనాలు పాచి బండ్ల ఊరేగింపు





**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 10** మండల పరిధిలోని ముత్రాజ్ పల్లి గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కొనసాగుతున్న జాతర ఉత్సవాలలో భాగంగా బుధవారం రోజున పాచి బండ్ల ఊరేగింపు గ్రామదేవతలైన దుర్గమ్మ పోచమ్మ దేవతలకు బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు ఉత్సవాలలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పాల్గొని పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామదేవతల కృపా కటాక్షం వలన ప్రజలందరూ సుఖసంతోషాలుగా ఉండాలని గ్రామ దేవతలను వేడుకున్నట్లు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు జాతర ఉత్సవాల కార్యక్రమంలో మండల ఎంపీటీసీలఫోరం అధ్యక్షుడు గుంజరి ప్రవీణ్ కుమార్ గ్రామ మాజీ సర్పంచ్ సంజీవులు, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామ గౌడ్ నాయకులు కిషోర్ గౌడ్ అమర్ సింగ్ సత్యం సొసైటీ డైరెక్టర్ మల్లేశం గ్రామ ప్రముఖులు సత్య గౌడ్ నర్సింలు గ్రామ పెద్దలు చిన్నలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మల్లన్న గుడి ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి

– జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా – ఎంపీపీ కల్లూరు హరికృష్ణ



**శివంపేట ప్రజాజ్యోతి:** శివంపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన మల్లన్న గుడి ప్రారంభోత్సవం వేడుకలు పాల్గొన్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,ఎంపీపీ కల్లూరి హరికృష్ణ,జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే మనసు ప్రశాంతత పొందుతుంది,దేవాలయాలు మానసిక ప్రశాంతత ఇస్తాయని,దైవభక్తి,సేవ గుణం,గొప్ప లక్షణాలని నేటి తరానికి అవి అర్థమయ్యేలా చెప్పాలని,అందుకు దేవాలయాలు తోడ్పడుతాయని అన్నారు,ఈ కార్యక్రమంలో శివంపేట్ మండలం సీనియర్ నాయకులు యాద గౌడ్, అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బాబురావు, మహేందర్ రెడ్డి, వెంకటేష్, లక్ష్మీ నరసయ్య, శ్రీశైలం, అశోక్, తిమ్మాపూర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

## పారిశ్రామికవాడలో ఇనుము స్టీల్ దొంగతనాలకు పాల్పడుతున్న

# పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పారిశ్రామిక యాజమాన్య సంఘం

– పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటే అర్ధరాత్రి దొంగలు ఎక్కువయ్యారు



**మనోహరాబాద్, ఏప్రిల్ 10 ( ప్రజా జ్యోతి )** మండలంలోని కొండాపూర్ టి ఎస్ ఐ ఐ సి పారిశ్రామిక వాడలో రాత్రి వేళలో దొంగలు రెచ్చిపోతున్నారు. సోమవారం అర్ధరాత్రి కొందరు దొంగలు కొండాపూర్ పారిశ్రామిక వాడలో ఓ పరిశ్రమ వెనక భాగం నుంచి ఇనుము ఐరన్ స్టీల్ దొంగలించారని పరిశ్రమల సంఘం ప్రధాన కార్యదర్శి జి.వి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆయన మాట్లాడుతూ పరిశ్రమలలో గత కొంతకాలంగా గుర్తుతెలియని కొందరు వ్యక్తులు చోరీలకు పాల్పడుతున్నారని. పరిశ్రమలలో పనిచేసే సెక్యూరిటీ గార్డ్స్ ను భయభ్రాంతులకు గురి చేస్తూ డీజిల్ సిమెంట్ ఇనుము స్టీల్ ఎత్తుకెళ్తున్నారని అన్నారు. కోట్ల రూపాయల ఖర్చుపెట్టి పరిశ్రమలు ఏర్పాటు చేస్తుంటే దొంగతనాలతో భరించలేకపోతున్నామని ఇలా పరిశ్రమలకే రక్షణ లేనప్పుడు ఎలా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని జి వి సుబ్రహ్మణ్యం ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాము త్వరలోనే వారిని గుర్తించి పోలీసులు పట్టుకుంటారని పరిశ్రమల యజమాన్య సంఘం ప్రధాన కార్యదర్శి జీవీ సుబ్రహ్మణ్యం తెలిపారు.

# గ్రామ దేవతలకు పాచి బండ్ల ప్రదర్శన

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 10** మండల పరిధిలోని వెంకట్రావుపేట్ గ్రామంలో బుధవారం గ్రామదేవతలకు పాచిపండ్ల ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ఉదయం గ్రామంలోని పోచమ్మ, వెంకటేశ్వర స్వామి, లచ్చమ్మ తల్లి, పెద్దమ్మ తల్లి ,మల్లన్న స్వామి ఎల్లమ్మ తల్లి ఆలయాలలో పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు అందంగా అలంకరించిన బోనాలను గ్రామదేవతలకు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవార్లకు బోనం సమర్పించారు సాయంత్రం అంద ంగా ముస్తాబు చేసిన బండ్లు గ్రామ పురవీధుల గుండా డబ్బు వాయిద్యాలతో గ్రామస్తులు నృత్యాలు చేస్తూ బండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు పరిసర గ్రామాల ప్రజలు బండ్ల ప్రదర్శన



ఆసక్తికరంగా తిరిగరించారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నజియా సలావుద్దీన్ యూత్ నాయకులు కుత్బుద్దీన్ వార్డు సభ్యులు మాజీ తునికి ఆలయ కమిటీ డైరెక్టర్ దొంతుల దుర్గయ్య ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు, మాజీ ఉపసర్పంచ్ శేఖర్, ఆకుల మణయ్య, నీలం కృష్ణ ,నీలం హరి,దొంతుల పోచయ్య నర్సింలు శేఖర్ బాల నర్సింలు గ్రామ పెద్దలు యువకులు, మహిళలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి కలెక్టర్ అనుకుంటున్నాడా..?

- మెదక్‌లో భూత్ అధ్యక్షుల సమావేశం
- హాజరువుతున్న అభ్యర్థి రఘు నందన్ రావు, ఈటల
- జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్




**మెదక్ ప్రజాజ్యోతి :** మెదక్ పార్లమెంటు పరిధిలో ఉన్నటువంటి 2156 పోలింగ్ బూతుల యొక్క అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోఆర్డినేటర్ మరియు బిఎల్ఎలు వీరందరితోటి కలిపి గురువారం సాయంత్రము మెదక్ పట్టణంలోని చిల్డ్రన్స్ పార్కులో సమావేశము ఏర్పాటు చేయడానికి నిర్ణయించామని బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ తెలిపారు.గురువారం సాయంత్రం ఐదు గంటలకు మెదక్ పట్టణంలోని చిల్డ్రన్స్ పార్క్ లో ఈ సమావేశం జరగబోతోందన్నారు. ముఖ్యంగా బూత్ స్థాయిలో పోలింగ్ బూత్ స్థాయిలో కార్యకర్తలు ఏ విధంగా పని చేయాలి రానున్న ఎన్నికల్లో ఏవిధంగా ముందుకు వెళ్లాలి అనే అంశం పై బిజెపి అభ్యర్థికి ఓటు ఎందుకు వేయాలి, బి ఆర్ ఎస్, కాంగ్రెస్ లకు ఎందుకు ఓటు వేయొద్దు అని వివరించడానికి బూతు స్థాయి ముఖ్య నాయకుల యొక్క సమావేశము నిర్వహిస్తున్నమన్నారు.పార్లమెంట్ లోని మూడు జిల్లాలు 7 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు అందరూ కూడా రాబోతున్నారు. ఇట్టి కార్యక్రమానికి మెదక్ పార్లమెంటు అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు తో పాటు మాజీ మంత్రి వర్యులు ఈటల రాజేందర్ కూడా హాజరువుతున్నారని తెలిపారు. ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతారు కార్యకర్తలు ఏ విధంగా వారి వారి యొక్క పోలింగ్ బూత్ లో పనిచేయాలి వచ్చేనెల 13వ తేదీ వరకు ఏ విధంగా జాగ్రత్తలు వహించాలి కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ మోసపూరితమైనటువంటి ఎత్తుగడలతోపాటు విచ్చలవిడిగా డబ్బులను మద్యాన్ని పంపే ప్రయత్నం కూడా చేయబోతుందని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తుండన్నారు.గత రెండు రోజుల క్రితం సిద్దిపేటలో టిఆర్ఎస్ అభ్యర్థి మరి ఇంకా అతను కలెక్టర్ అనుకోని ప్రభుత్వ ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేశారు.వారు సస్పెండ్ కావడానికి కారకులైనటువంటి టిఆర్ఎస్ అభ్యర్థి మీద కూడా చర్యలు తీసుకోవాలని భాజపా ఈసీకి కూడా పిర్యాదు చెసిందన్నారు. ఎలక్షన్లో అయ్యేటంతవరకు కూడా ఎవరి పోలింగ్ బూత్ పరిధిలో వారు పని చేయాలి పోలింగ్ బూతుల లో కార్యకర్తలు అందరూ కూడా వారిగా పన్నా ప్రముఖ్ ల వారిగా ఇళ్లవారిగా డివైడ్ చేసుకొని ఆయా ఇంటికి వెళ్లి ఆ ఓటర్ను కలిసి నరేంద్ర మోడీ ని మూడోసారి ప్రధానమంత్రి కావడానికి పనిచేయాలని చెప్పాలి , పదకొండవ స్థానంలో ఉన్నటువంటి భారతదేశాన్ని ప్రపంచంలో 5 ఐదో స్థానానికి రావడం నరేంద్ర మోడీ నాయకత్వం వల్ల జరిగిందన్నారు.మూడోసారి ప్రధానమంత్రి అయిన తర్వాత మూడోసారి ప్రధానమైతే అయితే మరి ఐదవ స్థానం నుంచి ప్రపంచంలో మూడవ స్థానానికి తీసుకరావడానికి ప్రయత్నం చేస్తారు.వికసిత భారత్ సంకల్పము ఏదైతే లక్ష్యంగా ఉందో 2047 వరకు రాబోయే రోజుల్లో విశ్వ గురువుగా ప్రపంచంలోనే నంబర్ వన్ దేశంగా భారతదేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కంకణ బద్ధులై నరేంద్ర మోడీ పనిచేస్తున్నారు. దీనికై సన్నాహక సమావేశము రేపు సాయంత్రం 5 గంటలకు మెదక్ పట్టణంలోని చిల్డ్రన్స్ పార్క్ లో జరుగనున్న సమావేశం కు హాజరై విజయవంతం చేయాలన్నారు.ఈ సమావేశం లో పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, గడ్డం కాశినాథ్, మధు, నాగరాజు, రంజిత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# జోరుగా కల్తీ ఐస్ క్రీమ్స్ దందా

- కాసుల కక్కుర్తితో ఐస్ క్రీమ్స్ కల్తీ చేస్తున్న వైనం
- పైనేమో బ్రాండెడ్ ఐస్ క్రీమ్ కంపెనీ లేబుల్స్
- ఐస్ క్రీమ్ తయారీలో విషపూరిత రసాయనాలు వాడుతున్నట్లు పోలీసుల వెల్లడి



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 10:** ఐస్ క్రీమ్ అంటే ఇష్టపడని వారు ఉండరు. చిన్న, పెద్ద అనే తేడా లేదు. అంతా ఐస్ క్రీమ్స్ ని లైక్ చేస్తారు. పైగా ఇప్పుడు అసలే సమ్మర్. దీంతో ఐస్ క్రీమ్స్ కి మరింత డిమాండ్ పెరిగింది. మండుటెండల్లో చల్లచల్లని ఐస్ క్రీమ్ తింటే ఆ మజానే వేరు. అయితే, ఐస్ క్రీమ్ లవర్స్ జాగ్రత్త పడాల్సిందే. పిల్లలు అడిగారు కదా అని వెంటనే ఐస్ క్రీమ్ కొనిచ్చారో ఇక అంతే సంగతులు. ఐస్ క్రీమ్.. ఆరోగ్యం పాలిట శాపంగా మారుతోంది. ఎందుకంటే.. ఐస్ క్రీమ్ లను కల్తీ చేస్తున్నారు. కాసుల కక్కుర్తితో కొందరు కేటుగాళ్లు ఐస్ క్రీమ్ లను కల్తీ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి తమ జేబులు నింపుకుంటున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించరు. అపరిశుభ్ర వాతావరణం. హానికారక, ప్రమాదకర కెమికల్స్ వినియోగం. ఇదీ చాలా చోట్ల జరుగుతున్న తంతు. పైనేమో బ్రాండెడ్ ఐస్ క్రీమ్ కంపెనీ లేబుల్స్ ఉంటాయి. లోనేమో నాసిరకపు సరుకు ఉంటుంది. ఎవరికీ ఎలాంటి అనుమానం రాకుండా కల్తీ చేసిన ఐస్ క్రీమ్స్ ను మార్కెట్ లో అమ్మేస్తున్నారు మోసగాళ్లు. వివిధ బ్రాండ్ల పేరుతో అమ్ముతున్న ఐస్ క్రీమ్ ల తయారీలో కేటుగాళ్లు కల్తీ చేస్తున్నారు. అక్రమార్జన కోసం వక్ర మార్గాలు పడుతున్నారు. తెలంగాణలో పలు చోట్ల కల్తీ ఐస్ క్రీమ్ ల కలకలం రేగింది. పోలీసుల దాడుల్లో విస్తుపోయే వాస్తవాలు వెలుగుచూశాయి. అపరిశుభ్ర వాతావరణంలో విషపూరిత రసాయనాలు, హానికరమైన రంగులు కలిపి ఐస్ క్రీమ్ లు తయారు చేసి మార్కెట్ లో విడుదల చేస్తున్నారు. ఇటీవల వికారాబాద్, పరిగి, తాండూర్ లో పలు ఐస్ క్రీమ్ తయారీ ఫ్యాక్టరీలను పోలీసులు సీజ్ చేశారు. అక్కడ జరుగుతున్న తంతు చూసి షాక్ అయ్యారు. ఐస్ క్రీమ్ లు కల్తీ చేస్తున్న వైనం విస్మయానికి గురయ్యారు. ఐస్ క్రీమ్ తయారీలో విషపూరిత రసాయనాలు వాడుతున్నట్లు పోలీసులు కనుగొన్నారు. ఆకర్షణీయంగా ఉంటూ మిలమిల మెరిసేందుకు కెమికల్స్ వాడుతున్నట్లు గుర్తించారు. ఈ కెమికల్స్ రక్తనాళాలపై తీవ్ర ప్రభావం చూపుతాయని పరిశోధనలో తేలింది. ఐస్ క్రీమ్ ల తయారీలో నిర్దేశిత ప్రమాణాలు పాటించడం లేదని తనిఖీల్లో తేలింది. రూ.29లక్షల విలువ చేసే కల్తీ ఐస్ క్రీమ్స్ తో పాటు హానికరమైన రసాయనాలు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాదు టేస్ట్ పెరగడానికి ప్రమాదకరమైన పౌడర్ ను వాడుతున్నట్లు పోలీసుల విచారణలో తెలిసింది. ఇలా తయారు చేసిన ఐస్ క్రీమ్స్ కు బ్రాండెడ్ ఐస్ క్రీమ్ కంపెనీల లేబుల్స్ వేసి మార్కెట్ లోకి విడుదల చేసి సొమ్ము చేసుకుంటున్నారు కేటుగాళ్లు. అంతేకాదు శుభకార్యాలకు కూడా సప్లయ్ చేసి డబ్బు ఆర్జిస్తున్నారు కంత్రీగాళ్లు. ధనార్జనే ధ్యేయంగా ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతూ కల్తీలకు పాల్పడుతున్న కొందరు నేరగాళ్లను పోలీసులు అరెస్ట్ చేశారు. పైగా ఆయా ఐస్ క్రీమ్ తయారీ ఫ్యాక్టరీలకు అనుమతులు కూడా లేవని పోలీసులు గుర్తించారు.

# తాగునీటికి ఇబ్బందులు రావద్దు

- ట్యాంకులు, సంపులను తరచూ శుభ్రం చేయించాలి
- అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి
- ఎక్కడ సమస్య ఉన్న వెంటనే పరిష్కరించండి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ఎప్రిల్ 10, (ప్రజాజ్యోతి):** వేసవి కాలం నేపథ్యంలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. బుధవారం కొత్తపల్లి మండలం కమాన్ పూర్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద, చింతకుంట లోని వినాయక నగర్ లో ఎస్డీఎఫ్ నిధులతో కొత్తగా వేసిన బోర్ వెల్లను పరిశీలించారు. బోర్వెల్లు ఎన్ని ఫీట్లు వేశారు. తాగునీటి సరఫరా ఎలా ఉందని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇబ్బందులు ఉన్నచోట వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. కమాన్పూర్ లో స్థానిక మహిళలతోనూ జిల్లా కలెక్టర్ మాట్లాడారు. మిషన్ భగీరథ నీరు సరిగా వస్తున్నదా ఎంతసేపు సరఫరా చేస్తున్నారు ఇక్కడ తాగునీటికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు సిబ్బందితో శుభ్రం చేయించాలని అధికారులకు సూచించారు. బ్లీచింగ్ పౌడర్ సైతం ట్యాంకుల్లో చల్లాలని తెలిపారు. అదేవిధంగా నాచు పేరుకు పోకుండా తరచూ సంపులను శుభ్రం చేయించాలని పేర్కొన్నారు. అపరిశుభ్రంగా ఉన్న నీరు తాగితే ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని తెలిపారు. స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని చెప్పారు. తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా అవసరం ఉన్నచోట యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉండకుండా అప్రమత్తంగా ఉంటూ ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డీఈ సూర్య ప్రకాశ్, తహసీల్దార్ రాజేశ్, ఆర్ఐ అరుణ్, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



